నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
31 డిసెంబర్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




షెడ్యూల్ కులాల వర్గీకరణ పై కుల సంఘాల నుండి

# అభిప్రాయ సేకరణ

- ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వెల్లడి
- ఆర్థిక స్థితిగతులపై అభిప్రాయ సేకరణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

షెడ్యూల్ కులాల వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల వర్గీకరణపై ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి ప్రజలు, వివిధ కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు వినతులు స్వీకరించారు. తొలుత ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , జియంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల వర్గీకరణపై ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో షెడ్యూల్ కులాల లోని ఉప కులాల వారీగా సామాజిక , ఆర్థిక , రాజకీయ , విద్యా స్థితిగతులపై శాఖల వారీగా అధికారులు సమగ్ర వివరాలను ఖచ్చితమైన అంకెలతో అందించాలన్నారు. షెడ్యూల్ కులాలలోని ఉప కులాల వారీగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు , జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు , పాఠశాల , కళాశాల , ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు , వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన వారు , స్వయం సహాయక సంఘాల్లో , ప్రభుత్వ పథకాల ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారు , వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకుల ద్వారా ఋణాలు పొందిన వారి వివరాలు సమగ్రంగా అందించాలన్నారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాలలో అతి తక్కువ శాతం వున్న ఇతర ఉప కులాల వారికి షెడ్యూల్ కుల ధృవీకరణ పత్రాలు జారీకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లాలో షెడ్యూల్ కులాలకు సంబంధించి వివరాలను మిగతా 3వ పేజీలో

## ఏపీ కొత్త సీఎస్ విజయానంద్

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్ర ప్రదేశ్ కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజ యానంద్ నియామితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31వ తేదీన మధ్యాహ్నం నుంచి ఆయ న సీఎస్ గా బాధ్యతలు చేపడతారని ఉత్తర్వులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సీఎస్ విజయానంద్ పదవీ కాలం వచ్చే సంత్సరం నవంబరు వరకు ఉంది. నీరభ్ కుమార్ పదవీ విరమణ :ఈ నెల 31 తేదీ మధ్యాహ్నం ప్రస్తుత సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయను న్నారు. ఈ ఏడాది జూన్ 7న సీఎస్?గా బాధ్యతలు తీసుకున్న ఆయన పదవీ కాలం ఈ నెల 31తోనే ముగిసింది.

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి

## భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంపు

**మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోమవారం తెలిపారు. ఏయే ప్రాంతాల్లో ఎంతెంత పెంచాలి, ఎక్కడ తగ్గించాలి.. అనే అంశాలపై పూర్తి నివేదికను జనవరి 15లోగా ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై తాడేపల్లి ఐజీ కార్యాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. "గత ప్రభుత్వం చేసిన విచ్చలవిడి అప్పుల భారం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అయితే రాష్ట్రానికి రెవెన్యూ కూడా అవసరం. ఈ నేపథ్యంలోనే రిజిస్ట్రేషన్ విలువలు పెంచాలని నిర్ణయించాం. అయితే ఎక్కడెక్కడ గ్రోత్ కారిడార్లు ఉన్నాయో, ఎక్కడ భూమి రేట్లు బాగా పెరిగాయో అక్కడ మాత్రమే రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతాం. గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువల పెంపును శాస్త్రీయ పద్ధతిలో చేయలేదు. దీంతో చాలా చోట్ల భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువ అధికంగా ఉన్నట్లు గుర్తించాం. వాటిని సరిచేస్తున్నాం. అలాంటి చోట్ల రిజిస్ట్రేషన్ విలువను తగ్గిస్తాం. భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే చోట సగటున 15 శాతం నుంచి 20 శాతం వరకు పెంపుదల ఉంటుంది" అని తెలిపారు.



సీఎం పర్యటన సందర్భంగా యలమంద గ్రామంలో

# భారీ బందోబస్తు

- పర్యవేక్షించిన ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి
- 1120 మంది పోలీసులతో విస్తృత బందోబస్తు
- సభా వేదిక వరకు పోలీస్ కాన్వాయ్ ట్రైల్ రన్

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లా నరసరావుపేట పరిధిలో యలమంద గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సీఎం రాక సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పర్యవేక్షణలో పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వీవీఐపి కాన్వాయ్ ట్రయిల్ రన్ పల్నాడు జిల్లా పోలీసులు సోమవారం నిర్వహించారు. తదనంతరం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాటు చేసిన బందోబస్తు పోలీస్ అధికారులు,సిబ్బందికి యల్లమంద గ్రామ కోదండ రామాలయం ప్రక్కన కళ్యాణ మండపం వద్దా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రీఫింగ్ ను ఐజీ ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ ఎస్పీ మాట్లాడుతూ ప్రజావేదిక పేదల సేవలో సభకు హాజరు అయ్యే ప్రజలకు అనుగుణంగా పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీరిలో 3 అడిషనల్ ఎస్పీ లు, 7 మంది డిఎస్పీ లు, 30 మంది సిఐ లు,99 మంది ఎస్.ఐ లు, 177 మంది ఏఎస్ఐ/హెచ్ సి లు, 320 మంది పిసి లు, 44 మంది ఉమెన్ పి సి లు,23 మంది ఉమెన్ హెూం గార్డ్,281 మంది హెూంగార్డులు, ఏ.అర్/ స్పెషల్ ఫోర్స్ సుమారు136 మంది ఉన్నారు. అందరూ కలిపి సుమారు 1120 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కావున పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వర్తించాలి. వీవీఐపిలు, వీఐపీలు మిగతా 3వ పేజీలో

# ఎస్సీ కుల గణన జాబితా సవరణకు నేడు చివరి రోజు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలకు మంగళవారం (31వతేదీ) ఆఖరి రోజు అని గుంటూరు నగరపాలక కమిషనర్ పులి శ్రీనివాసు లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పూర్తి అయిన కుల గణన జాబితాలను ఈ నెల 26న నగరంలోని 206 వార్డ్ సచివాలయాల నోటీసు బోర్డ్ ల్లో సందర్భనార్థం ప్రకటించామని తెలిపారు. నగర ప్రజలు సర్వే రిపోర్ట్ లోని తమ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో చెక్ చేసుకోవచ్చని తెలిపారు. పేర్లు లేదా సబ్ కేటగిరి వివరాలు తప్పుగా ఉన్నా లేదా ఏమైనా అభ్యంతరాలు ఉన్నా మంగళవారం (31వ తేదీ) సాయంత్రం 5 గంటలలోపు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి, విఆర్ఓలకు లిఖిత పూర్వకంగా అర్జీలు అందించవచ్చని తెలిపారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## హైందవ శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయండి

**మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్**



**మాచవరం, మేజర్ న్యూస్ :** జనవరి 5వ తేదీన విజయవాడలో హిందూ ధార్మిక పరిషత్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గం లోని గురజాల మాచవరం పిడుగురాళ్ల దాచేపల్లి మండలాల హిందూ సంఘాలవారు హాజరై చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన : సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి ని, శ్రీ భ్రమర గ్రూప్ అధినేత, అమరావతి చాప్టర్ అధ్యక్షులు గళ్లా రామచంద్ర రావు ని వారి నివాసంలో సి.బి.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీ నారాయణ ఆదివారం కలిశారు..

## రబీ పంటలకు సర్వం సిద్ధం

**వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడి**

గుంటూరు, మేజర్ న్యూస్ : కొల్లిపర మండలంలో రబీ - 2024-25 వ్యవసాయ సీజన్ లో 6521 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం కాగా, 6125 హెక్టార్లలో జొన్న మొక్కజొన్న పంటలు 396 హెక్టార్ లలో కూరగాయ పంటలు సాగు చేయడానికి కావలసిన ఎరువులు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉంచారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు రబీ పంట కాలంలో 5039 హెక్టార్ లలో జొన్న మొక్కజొన్న పంటలు సాగుచేశారు, మిగిలిన విస్తీర్ణంలో పంట విత్తడం చేయవలసివుంది. జొన్న మొక్కజొన్న పంటలకు పంట విత్తిన 20 వ రోజు నుండి ఎరువుల వాడకం మొదలై నీటి లభ్యత ఆధారంగా మూడు దఫాలలో అనగా ఫిబ్రవరి మాసం 15 వరకు రైతులు ఎరువుల వినియోగం జరుగుతుంది. కొల్లిపర మండలానికి ఈ రబీ పంట కాలానికి 3896 టన్నుల యూరియా, 1187 టన్నులు డి. ఏ. పి, 1565 టన్నులు కాంప్లెక్స్ వెరసి 6421 టన్నులు వివిధ ఎరువులు అవసరం కాగా, కొల్లిపర మండల రైతాంగానికి కావలసిన పై ఎరువులను నవంబర్ మాసం చివరి వారం నుండే అందుబాటులోకి తేగా ఇప్పటివరకు 1561 టన్నుల యూరియా 792 టన్నుల డి. ఏ. పి, 396 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు వెరసి 2749 ఎరువులు అమ్మకాలు పూర్తి కాగా మండలంలో 1299 టన్నుల యూరియా, 210 టన్నులు డి. ఏ. పి, 502 టన్నులు కాంప్లెక్స్ వెరసి 2011 ఎరువులు అందుబాటులో ఉన్నాయి. అధిక ఎరువుల వినియోగం దృష్టిలో ఉంచకొని రబీ సీజన్లో రైతు సేవ కేంద్రాలలో కూడా ఎరువులను అందుబాటులోకి తేవడం జరిగినది.

# అందుకే నేను థియేటర్‌కు వెళ్లి సినిమా చూడటం మానేశా

## డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రతి నటుడు ప్రేక్షకుడి నుంచి ప్రశంసలు కోరుకుంటాడని, అందుకే మొదటి రోజున థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తాడని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలపై స్పందించారు. ప్రేక్షకుల అనుభూతిని పాడు చేయడం నాకు ఇష్టం లేదు. నేను నటించిన మూడో సినిమా తర్వాత థియేటర్‌కు వెళ్లడం మానేశా. సినిమా విడుదలైన రోజు ప్రతీ నటుడికి పరీక్ష సమయం. బహుశా ఆయన అందుకే థియేటర్‌కు వెళ్లి ఉంటారు. ఏ నటుడైనా ఎందుకు థియేటర్‌కు వెళ్లాలనుకుంటాడో తెలుసా? సినిమా బాగాలేకపోతే తిడతారు. అలాగే బాగుంటే ప్రశంసిస్తారు. అందరికీ స్తుతించడం కావాలి. దేవుడిని కూడా మనం స్తుతిస్తాం. 'నువ్వు గొప్పవాడివి స్వామి' అని పొగుడుతాం. మీరు (విలేకరులు) ఆర్టికల్ రాస్తే, 'బాగుంది' అంటే సంతోషపడతారు. నటుడు కూడా తన నటనకు ప్రేక్షకులు ఎలా స్పందిస్తున్నారో చూడాలను కుంటారు. వాళ్ల నుంచి వచ్చే ప్రశంస వెలకట్టలేం" "ఇటీవల నేను విజయనగరం ప్రాంతంలో తిరుగుతుంటే, ప్రతి నాలుగు కిలోమీటర్లకు పోలీసులు వచ్చి 'మీరు ఆగాలి.. ఇక్కడే ఆగిపోవాలి' అనడం మొదలు పెట్టారు. నేను ఉత్సాహంతో వెళ్లడం వేరు. నాతో పాటు అధికారులు కూడా ఇబ్బంది పడుతున్నారని అర్థమైంది. దారి మధ్యలో ల్యాండ్‌మైన్స్ ఉండొచ్చు. సడెన్‌గా ఎవరైనా కాల్పులు జరపవచ్చు. నకిలీ ఐపీఎస్ ఉండొచ్చు (నవ్వులు). అలాగే, గత కొన్నేళ్లుగా చాలా మంది హీరోలు విడుదల రోజున థియేటర్‌కు వెళ్లి సినిమా చూడటం మానేశారు. నాకు తెలిసి చిరంజీవి ముఖానికి మాస్క్ వేసుకుని, ఎవరికీ కనపడకుండా ఒక్కరే వెళ్లి సినిమా చూసి వచ్చేవారు. ఇప్పుడు కెమెరాలు పెరగడం వల్ల కుదరలేదు. నేను ఎక్కడికైనా బయటకు వెళ్తే, జనాలు నన్ను చూడటానికి, ఒకరిపై ఒకరు పడిపోతుంటారు. కొన్నిసార్లు నాకు బందోబస్తుగా వచ్చిన పోలీసులు, కవరేజ్‌కు వచ్చిన విలేకరులు నలిగిపోతుంటారు. హీరోలు, నాయకులు బయటకు వచ్చి అభివాదం చేయకపోతే, పొగరనుకుంటారు. చేయి ఊపడం ఎంజాయ్ చేయడం కాదు. (మధ్యలో ఓ విలేకరి స్పందిస్తూ.. సినీ ఇండస్ట్రీలో ఎవరినీ అల్లు అర్జున్‌లా అరెస్ట్ చేయలేదని కూడా చర్చ నడిచింది) దట్ ఈజ్ రేవంత్‌రెడ్డిగారు. ఆ స్థానంలో నేనున్నా అలాగే చేసేవారు. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే ఆయన రేవంత్‌రెడ్డి. ఇక్కడ విషయం ఏంటంటే, 'నువ్వు ఎవరు' అన్నది కాదు. నీ ద్వారా ఏం జరిగింది? అన్నదే ముఖ్యం"

**సంధ్య థియేటర్ ఘటన.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన పవన్‌కల్యాణ్**

"ఒక పరిశ్రమ కావాలంటే, దానికొక స్టేటస్ ఉంది. ఇటీవల టూరిజానికి ఇచ్చాం. ఫిల్మ్ ఇండస్ట్రీకి కూడా అది రావాలి. వాళ్లు కూడా కొన్ని తప్పులు సరిదిద్దుకోవాలి. క్రమశిక్షణగా ఉండాలి. చెప్పే కథలు, మార్కెటింగ్, ఉపాధి ఇలా అన్నీ చూసుకోవాలి. చాలా సంస్కరణలు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయి. ఒక్కో జిల్లాకు ఒక్కో వైవిధ్యమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. సినిమా ఇండస్ట్రీలోనూ ఉన్న వాళ్లలో అనేక రకాల నేపథ్యాలు కలిగి ఉన్నారు. అంతా ఒక్కటి కావాలి."

"సినిమాలే కాదు, టెలివిజన్ మీడియాలోనూ క్వాలిటీ పెంచాలి. అందుకే నేను పర్యటనలు చేసి, అవసరమైన ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటాం. పాతిక లక్షల బడ్జెట్ పెట్టుకుంటే, ఏపీలో ఎక్కడెక్కడ షూటింగ్ తీసుకుంటే ఆ బడ్జెట్ సరిపోతుందో, చెప్పేలా ఒక బుక్‌లెట్ తీసుకురావాలన్నది ఆలోచన. ఫిల్మ్ ఇండస్ట్రీలో టెక్నికల్ టీమ్ పెరగాలి. క్వాలిటీ ఫిల్మ్ మేకింగ్ పెరగాలంటే, పోటీ కూడా ఉండాలి"

"తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ గ్లోబల్‌గా మరింత రాణించాలంటే మానవ వనరుల అభివృద్ధి లేకుండా అది జరగదు. మన తెలుగు ఇండస్ట్రీలో ఎంతమందికి సాహిత్యంపై అవగాహన ఉంది? గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ ఎంతమందికి తెలుసు? ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి ప్రభుత్వాలకు ఎంతో ఆదాయం వస్తుంది. అలాగే, ఇండస్ట్రీ ఎంతో మందికి ఉపాధినీ కల్పిస్తోంది. సాహిత్యం నేపథ్యంతో కూడిన స్క్రూల్స్, స్టోరీ టెల్లింగ్, కల్చరల్ స్కూల్స్ రావాలి" అని పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

# ఉగాది నుంచి ఉచిత బస్సు పథకం అమలు..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ మాత్రం ఇప్పటివరకూ అమలు కాలేదు. దీనిపై ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. ఆ వివరాలను ఇవాళ మరోసారి సీఎం చంద్రబాబుతో అధికారులు చర్చించారు. ఇందులో ఎప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించాలన్న దానిపై ఓ క్లారిటీకి వచ్చినట్లు సమాచారం. ఏపీలో కూటమి సర్కార్ సూపర్-6లో భాగంగా మరో హామీని అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ అంశంపై ఉన్నతాధికారులు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో ఇవాళ సీఎం చంద్రబాబు చర్చించారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకంలో మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే మహిళల ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు సాధ్యాసాధ్యాలపై పలు మార్లు చర్చలు నిర్వహించిన సీఎం చంద్రబాబు అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. అయితే ఈ పథకం అమలు చేస్తున్న కర్నాటక, తెలంగాణ, ఢిల్లీలో అమలు విధానంపై పలు అనుమానాలు ఉండటంతో వాటిని నివృత్తి చేసుకుని రావాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే ఉగాది నుంచి అమలుకు మాత్రం సిద్ధం కావాలని చంద్రబాబు ఇవాళ అధికారులకు తేల్చిచెప్పేశారు. దీంతో అధికారులు ఆ లోపు ఇతర రాష్ట్రాల రిపోర్టు తీసుకుని చంద్రబాబుకు అందించనున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి.

# ప్రతి వ్యాపార సంస్థ ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

## వర్తక, వ్యాపార ప్రతినిధులకు డిఎస్పి అబ్దుల్ అజీజ్ పిలుపు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరానికి ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న లాలాపేట పరిధిలోనే అత్యధిక మొత్తంలో కోట్లాది రూపాయల వ్యాపారం ప్రతినిత్యం జరుగుతోందని , అటువంటి ప్రధాన కేంద్రంలో సీసీ కెమెరాలు ఆవశ్యకత రోజు పెరుగు తోందని ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వర్తక వ్యాపార సంస్థల సభ్యులందరికీ దొంగతనాల నియంత్రణలో భాగంగా సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమం సోమవారం ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ పర్యవేక్షణలో సిఐ ఏవి శివప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నగరంలో దొంగతనాలు, దొమ్మీలు, మరేటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉండేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. లాలాపేట పరిధిలో, అలాగే నగరం పరిధిలోను ప్రతి వర్తక వ్యాపార సంస్థ ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పదేపదే చెబుతున్నప్పుడు చాలామంది వ్యాపారులలో నిర్లక్ష్యం ఉందన్నారు. నష్టం జరిగిన తర్వాత బాధపడడం కంటే నష్ట నివారణ చర్యలు తీసుకోవడం ముఖ్యమని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు వర్తక వ్యాపార సంస్థల సభ్యులందరూ దొంగతనాలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు ఉన్న ఎడల ఆ పరిధిలో ఏదైనా జరిగినా కూడా వెంటనే నిందితులను గుర్తించే అవకాశం ఉందన్నారు. ఈ విధమైనటువంటి చర్య కారణంగా భవిష్యత్తులో దొంగతనాలు, దొమ్మీలు, మరి ఎటువంటి అయినా నేరాలు జరగకుండా ఉండే అవకాశం ఉందన్నారు. నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం కూడా లేకపోలేదు అన్నారు. ఈ అవగాహన సదస్సులో సిఐ తో పాటు స్టేషన్ సిబ్బంది, వ్యాపార, వర్తక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రతిష్ఠాత్మక భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఏఆర్ఐ, ఢిల్లీ) డైరెక్టర్‌గా రాష్ట్రానికి చెందిన శాస్త్రవేత్త చెరుకుమల్లి శ్రీనివాసరావు గురువారం నియమితులయ్యారు. ఈ పదవిని చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి, శాస్త్రవేత్త శ్రీనివాసరావు కావడం విశేషం. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సమీపంలోని అనిగండ్లపాడు ఆయన స్వస్థలం. రైతు కుటుంబంలో జన్మించిన ఆయన అంచలంచెలుగా ఎదిగారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో 1982–86లో ఏజీ బీఎస్సీ, 1986–88 వరకు పీజీ చదివారు. భారత వ్యవసాయ పరిశోధన సంస్థలో పీహెచ్‌డీ చేశారు. 1992లో శాస్త్రవేత్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలిలో మూడు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో పని చేస్తూ ఈ స్థాయికి ఎదిగారు. విశిష్ట పరిశోధనలు చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ భూవిజ్ఞాన శాస్త్రవేత్తగా పేరు గడించారు. వాతావరణ మార్పులపై అంతర్జాతీయ స్థాయిలో జరిగిన విధాన నిర్ణయ సమావేశాలకు భారత ప్రతినిధిగా ఆయన హాజరయ్యారు. 300కు పైగా పరిశోధన పత్రాలు సమర్పించగా, అంతర్జాతీయ, జాతీయ జర్నల్స్‌లో



ప్రచురితమయ్యాయి. గత ఎనిమిదేళ్లుగా హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన, విస్తరణ యాజమాన్య అకాడమీ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. వ్యవసాయ పరిశోధన మండలిలో కొత్తగా చేరే యువ శాస్త్రవేత్తలకు కాలానుగుణంగా బోధనలో మార్పులు తీసుకువస్తూ తనదైన ముద్ర వేశారు. అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ కోర్సు ప్రవేశపెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తగా చేసిన సేవలకు గుర్తింపుగా 2010లో రాష్ట్రపతి నుంచి, 2015లో ప్రధానమంత్రి నుంచి

- **ఈ పదవి దక్కించుకున్న తొలి తెలుగు శాస్త్రవేత్త**
- **బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థికి ఈ హోదా దక్కడంపై హర్షం**

అవార్డులు స్వీకరించారు. అంతర్జాతీయ వ్యవసాయ ఆహార సంస్థ (ఎఫ్ఏఓ) పురస్కారం, పద్మశ్రీ ఐవీ సుబ్బారావు రైతు నేస్తం, తదితర పురస్కారాలు అందుకున్నారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ పరిశోధనలు చేస్తున్న పరిశోధన సంస్థలు, శాస్త్రవేత్తలకు మార్గనిర్దేశనం చేసే ఐఏఆర్ఐకు వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి శ్రీనివాసరావు డైరెక్టర్‌గా నియమితులు కావడంపై పూర్వ విద్యార్థుల సంఘం నేతలు గురువారం హర్షం వ్యక్తం చేశారు.

**అభినందనలు తెలిపిన అచ్చెన్నాయుడు**

భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చెరుకుమల్లి శ్రీనివాసరావుకు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు. కృష్ణా జిల్లాకు చెందిన ఆయన వ్యవసాయ రంగం అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు.

# కార్యకర్తలే నా కుటుంబం : ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

**గుంటూరు మేజర్ న్యూస్ :** పార్టీ ఆవిర్భావం నుంచి తనతో పాటు కలిసి జెండా భుజాన మోస్తున్న కార్యకర్తలే తన కుటుంబమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. వారికి ఏ చిన్న కష్టమొచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఇది తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చూపిన బాటగా ఆయన వెల్లడించారు. తీవ్ర అనారోగ్యంతో ఓల్డ్ క్లబ్ రోడ్డులోని మారుతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 52వ డివిజన్ చంద్రయ్యనగర్‌కు చెందిన వైసీపీ సీనియర్ కార్యకర్త దాంద్రపాటి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పరామర్శించారు. సోమవారం ఆసుపత్రికి వెళ్ళి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయనకు వైద్య సేవలు అందజేస్తున్న డాక్టర్ దీప్తితో అప్పటికప్పుడే



ఫోన్‌లో మాట్లాడి ఆయన ఆరోగ్యంపై వాకబు చేశారు. అనంతరం ఆర్థిక సాయం అందజేసి ఆందోళన చెందవద్దని మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుంచి చంద్రశేఖర్ పార్టీ కోసం నిజాయితీగా పని చేశారని తెలిపారు. సామాన్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ నిస్వార్థంగా పార్టీ కోసం, జగన్ సీఎం కావడం కోసం కష్టపడ్డారని చెప్పారు. తమ పార్టీలో ఇలాంటి కార్యకర్తలకే పెద్ద పీట అని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అన్న తేడా లేకుండా తామంతా కలిసి మెలిసి ఒకే కుటుంబంలా జీవిస్తామని చెప్పారు. ఒకరికొకరం అండగా నిలుస్తూ అంతిమంగా జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి చేయడమొక్కటే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యాట్ల రవి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, మంత్రి మహానంది, స్టాలిన్ బాబు, స్థానికులు మట్టిగుంట ప్రసన్న, మందగొర్ల గోపీ కిషోర్ యాదవ్, మొగిలి ఆంజనేయులు, విజయ్, చల్లా హరి నెహ్రూ, నాని, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయండి..

## మాచవరంలో హిందూ సంఘాల భారీ ర్యాలీ





**మాచవరం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మాచవరం లో సోమవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు జనవరి 5వ తేదీన హిందూ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ నాయకులు ఏలూరి శశి అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క హిందువు తన వంతుగా ప్రతి ఇంటికి ఒక మనిషి చొప్పున విజయవాడ భారీ బహిరంగ సభకు తరలిరావాలన్నారు. అందులో భాగంగానే మాచవరంలో స్థానిక సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి ఆర్యవైశ్య కళ్యాణ మండపం మీదగా బస్టాండ్ సెంటర్ వరకు హిందూ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు భారత్ మాతాకు జై, జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాచవరం కళ్యాణ మండపం అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అందుకు నిదర్శనం గానే విజయవాడలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు మాచవరం మండలంలోని అన్ని గ్రామాల నుండి హిందువులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు ఏలూరి మల్లికార్జునరావు దేవరపల్లి ప్రసాద్ మాచవరం యడ్లపల్లి రామారావు పుసులూరి రామయ్య కట్టమూరి లక్ష్మీనారాయణ వంగర కోటయ్య కుర్ర కోటయ్య గుండా వెంకటేశ్వర్లు తెల్లాకుల సైదారావు చిట్టిప్రోలు శ్రీనివాసరావు కొత్త రాజేశ్వరరావు శ్రీనివాసరావు చిట్టిప్రోలు బుల్లి కోటేశ్వరరావు తెల్లాకుల వెంకటరామయ్య వంకాయల రమేష్ ఊటుకూరు సత్యనారాయణ చిట్టిప్రోలు కోటి కొత్త కృష్ణమూర్తి వెంకటేశ్వర్లు మొక్కపాటి వెంకటేశ్వర్లు చిట్టిప్రోలు ఆంజనేయులు చింతా సాంబయ్య ఆరేటి కోటేశ్వరరావు కొత్త రామదాసు ఇంకా పలువురు హిందూ సంఘాల నాయకులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు ముందుగా హిందూ సంఘాల నాయకులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మాచవరం సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం ఈ ర్యాలీని ప్రారంభించారు

# షెడ్యూల్ కులాల వర్గీకరణపై కుల సంఘాల నుండి అభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు తెలియజేస్తూ 1904 సం. లో గుంటూరు కేంద్రంగా గుంటూరు జిల్లా ఏర్పడిందన్నారు. గుంటూరు జిల్లా జనవరి 2022 లో పల్నాడు , బాపట్ల జిల్లాలుగా విడిపోయిందని , ప్రస్తుత గుంటూరు జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు , 18 రెవెన్యూ మండలాలు , 222 రెవెన్యూ విలేజ్ లు వున్నాయన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం స్వయం ఉపాధి పథకాలు , పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో భాగంగా లబ్ధి పొందిన షెడ్యూల్ కులాల జనాభాలో ఉప కులాల వారీగా వివరాలను జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు . అదే విధంగా జిల్లాలోని షెడ్యూల్ కులాల జనాభాలో ఉప కులాల వారీగా వివిధ ప్రభుత్వ శాఖలలో 2019 నుండి పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు, 2014 నుండి పాఠశాల , ఇంటర్మీడియట్ , ఉన్నత విద్య, సాంకేతిక విద్య అభ్యసించిన వారి వివరాలు , వివిధ ప్రభుత్వ శాఖల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను తెలియజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో షెడ్యూల్ కులాలకు చెందిన జెడ్పీటీసీ, యంపీటీసీ , యంపీపీ లు వివరాలను జిల్లా పరిషత్ సిఈఓ జ్యోతిబసు , సర్పంచ్ లు, వార్డు మెంబర్ల వివరాలు డిపిఓ సాయి కుమార్, స్వయం సహాయక సంఘ సభ్యుల వివరాలు డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ , విద్యా శాఖలో ఉద్యోగులు , విద్యార్థుల వివరాలు డిఈఓ రేణుక, పారిశ్రామికవేత్తల వివరాలను జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ జయలక్ష్మీ , ప్రధాన మంత్రి ముద్రా యోజన ద్వారా ఋణాలు పొందిన వారి వివరాలు ఎల్ డి యం మహిపాల్ రెడ్డి ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు వివరించారు. సమావేశం అనంతరం ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలు , కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు మరియు వినతులు స్వీకరించారు. తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవర ప్రసాదు, జాతీయ , రాష్ట్ర స్థాయి , ఉమ్మడి గుంటూరు జిల్లాల షెడ్యూల్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశంపై ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ కు అర్జీలు అందించి, అభిప్రాయాలను తెలిపారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశంపై అర్జీ అందించటానికి వచ్చిన విభిన్నప్రతిభావంతుల వద్దకే ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వెళ్ళి అర్జీ స్వీకరించారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశానికి సంబంధించి మొత్తం 124 అర్జీలను అందించారు. సమావేశంలో గుంటూరు , బాపట్ల జిల్లాల రెవెన్యూ అధికారులు షేక్. ఖాజావలి , జి. గంగాధర గౌడ్ , ఆర్డిఓ కే. శ్రీనివాస రావు , డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు , ఎస్ సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.ప్రేమ కుమారి , ప్రజలు , కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా యలమంద గ్రామంలో భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

సంచరించే హెలిప్యాడ్, పెన్షన్ పంపిణీ లో భాగంగా పెన్షన్ అందుకొనే లబ్దిదారుల ఇళ్ళ వద్ద, కోదండ రామాలయం వద్ద,సభా ప్రాంగణము , కోటప్పకొండ రహదారి వెంబడి బందోబస్తు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ,ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రతలు తీసుకుంటూ,వారి వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాల గురించి వారికి తెలియపరచాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వెంటనే మీ పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన సదరు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యటన ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలి. వాహనదారులతో, ప్రజలతో ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది ఎంతో సంయమనం వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా వేదిక వద్ద వరకు కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించారు.

## సీఎం పర్యటనకు చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు

నరసరావుపేట, మేజర్ న్యూస్ : నేడు పల్నాడు జిల్లాలో ఎల్లమంద గ్రామంలో,సీఎం చంద్రబాబు పర్యటనకు సంబంధించి అధికారులు చురుగ్గా ఏర్పాటు చేస్తున్నారు. నేడు నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో సీఎం చంద్రబాబు చేతుల మీదగా లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ. చేస్తారు చంద్రబాబుతో పాటు కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు,గొట్టిపాటి రవి కుమార్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోటప్పకొండ కి. వెళ్లి సీఎం.త్రికోటేశ్వరున్ని దర్శించు కుంటారు.

## టేబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన

# హాసిని అభినందనీయురాలు

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**
టేబుల్ టెన్నిస్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన హాసిని చదువులోను ముందుంటూ ఆదర్శంగా నిలుస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. నగరపాలక సంస్థ ఎన్టీఆర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ లో శిక్షణ పొంది రాష్ట్ర స్థాయిలో అండర్-19, అండర్-17, ఉమెన్స్ విభాగాల్లో ప్రతిభచాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పి.హాసినిని సోమవారం కమిషనర్ తమ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్రీడలను ప్రతి ఒక్కరి జీవితంలో భాగం చేసుకోవాలని, తల్లిదండ్రులు చిన్నారులను క్రీడల పట్ల ప్రోత్సహించాలన్నారు. క్రీడల వలన చిన్నారుల్లో మానసిక, శారీరక ధారుఢ్యంతోపాటు చదువులోను ముందుంటారని టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి హాసిని రుజువు చేసిందన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో శిక్షణ పొందిన హాసిని ఈ నెల 20 నుండి 22 వరకు కాకినాడలో జరిగిన ఏపి స్టేట్ చాంపియన్షిప్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో అండర్-19 విభాగంలో బంగారు, అండర్-17 విభాగంలో రజత, ఉమెన్స్ విభాగంలో కాంస్య పతకాలు సాధించి, గుంటూరు నగర ఖ్యాతిని చాటిందన్నారు. రాష్ట్ర పోటీల్లో ప్రతిభ చూపిన హాసిని జనవరి 3 నుండి వదోదరలో జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండ్ యూత్ నేషనల్ చాంపియన్షిప్ లో పాల్గొనున్నదని, ఆ పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభతో పతకాలు సాధిస్తుందని ఆకాంక్షించారు. హాసిని తనకు ఇష్టమైన టేబుల్ టెన్నిస్ తో పాటు, తన చదువులో కూడా విశేష ప్రతిభ చాటుతుందన్నారు. త్వరలో ఎన్టీఆర్ స్టేడియం క్రీడల కేంద్రంగా నిలిచేలా ప్రత్యేక అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. హాసినిని ప్రోత్సహించిన తండ్రి కోటేశ్వరరావు, శిక్షణ అందించిన కోచ్ సురేంద్ర, ఆర్థిక ప్రోత్సాహంతో అండగా నిలిచిన గుంటూరు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్వీ.గురుదత్ లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.



## ప్రజారోగ్య కార్మికులు ప్రజారోగ్య విధుల్లోనే ఉండాలి

### » కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరాన్ని స్వచ్ఛ, సుందర నగరంగా తీర్చిదిద్దుకోవడానికి స్వచ్ఛ సర్వేక్షణ్, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లు జరుగుతున్నాయని, సూపర్వైజర్ల హోదాలో, డెప్యుటేషన్ పేరుతో ఉన్న 103 మంది ప్రజారోగ్య కార్మికులను కేవలం పారిశుధ్య పనులకే వినియోగించుకునేలా వారి డెప్యుటేషన్ రద్దు చేసి, పారిశుధ్య పనులకు డివిజన్లు కేటాయించామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా మెరుగైన పారిశుధ్యం కోసం డెప్యుటేషన్ పై వివిధ విభాగాల్లో, ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న ప్రజారోగ్య కార్మికులను, సూపర్వైజర్లను వారి డెప్యుటేషన్ రద్దు చేసి, పారిశుధ్య పనులు చేపట్టడానికి డివిజన్లు కేటాయించామని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అదనంగా కేటాయించబడిన కార్మికులను కేవలం పారిశుధ్య పనులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. డివిజన్ల వారీగా ఉదయం ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా, మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ చేపట్టేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి కమిషనర్ చాంబర్ కి అందించాలన్నారు. యాక్షన్ ప్లాన్ మేరకు ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. నగరంలో పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదులు రాకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని, సిఎంఒహెచ్, ఎంహెచ్ఓలు ప్రతి రోజు క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ నగరంలో మెరుగైన పారిశుధ్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు.



## దీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్లను డివిజన్లు మార్పు చేశాం

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో శానిటరీ డివిజన్లను 22నుండి 32కి పెంపు చేసి, దీర్ఘకాలంగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నఇన్స్పెక్టర్లను కూడా డివిజన్ల మార్పు చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరిగిన గుంటూరు నగర పరిధి దృష్ట్యా, మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడానికి వీలుగా ప్రస్తుతం ఉన్న 22 శానిటరీ డివిజన్లను 32 డివిజన్లుగా పెంపు చేశామన్నారు. అలాగే దీర్ఘ కాలంగా ఒకే డివిజన్లో విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్లను కూడా బదిలీ చేశామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, సుందర నగరంగా గుంటూరుని పరిరక్షించడంలో ప్రజారోగ్య విభాగం కీలకమని, అటువంటి ప్రాధాన్యత విభాగంలో విధులు నిర్వహించే కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు బాధ్యతగా ఉండాలన్నారు. తమకు కేటాయించిన ప్రాంతాల్లో నూరు శాతం పారిశుధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటరీ సూపర్వైజర్లు ఇన్స్పెక్టర్లు, కార్యదర్శుల పనితీరు, హాజరుని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ఇప్పటికే ఇతర విధుల్లో ఉన్న కార్మికులను తిరిగి పారిశుధ్య పనులకు కేటాయించామని, డివిజన్ల పరిధి తగ్గించినందున ప్రతి ఒక్కరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



## ఎన్డీఏ కూటమి అభివృద్ధి పథంలో ఒక చరిత్రాత్మకమైన చరమగీతం

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**
పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ముందుగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అరాచకమైన వైసీపీ పాలనకు చరమగీతం పాడి ఎన్డీఏ ప్రభుత్వానికి ఒక చారిత్రాత్మకమైన విజయాన్ని అందించిన సంవత్సరం 2024 అన్నారు. అలవుగాని హామీలతో అధికారంలోకి వచ్చి ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పతనానికి తీసుకెళ్లి రాజధాని లేని రాష్ట్రంగా తయారుచేసి మూడు రాజధానుల పేరుతో డ్రామాలాడీ దేశ చరిత్రలోనే ఏ వ్యక్తి ఇలాంటి పరిపాలన చేసి ఉండరని జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లారన్నారు. మూడు పార్టీల కలయికతో రాష్ట్ర అభివృద్ధి కావాలని 175 సీట్లు గాను 164 సీట్లు కూటమి ప్రభుత్వానికి ప్రజలు కట్టబెట్టారన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకున్న అనుభవంతో కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నారన్నారు. గత ఎన్నికల నాటికి రాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నీ గుంతలమయమయ్యాయని ఈ రోజు చూస్తే కొన్ని వందల కోట్లు వెచ్చించి గుంతలు లేని రహదారులు తయారయ్యాయని అలాగే మన నియోజకవర్గంలో కూడా 16 కోట్లుతో రహదారులకు మరమ్మతులు చేశామన్నారు. గత రెండు రోజుల క్రితం వైఎస్ఆర్ సిపి విద్యుత్ ఛార్జీల మీద నిరసన వ్యక్తం చేయడం చూసామని అసలు రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి ఈ నిరసనలు చేసే హక్కు ఈ వైఎస్ఆర్ సీపీ నాయకులకు లేదని ఈ సందర్భంగా యరపతినేని ప్రశ్నించారు. ఈ వైఎస్ఆర్సిపి నాయకులకు ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఇంకా బుద్ధి రాలేదని సోషల్ మీడియాలో కూడా వికృతమైన చేష్టలతో పలు రకాల పోస్టులు పెడుతున్నారని వాటి నుండి బయటికి రాకపోతే భవిష్యత్తులో దారుణమైన పరిస్థితి ఎదుర్కొనవలసి ఉంటుంది అన్నారు. అలాగే గురజాల నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల్లో చేసిన అక్రమాలు ఒక్కొక్కటి బయటపడుతుంటే చాలా ఆశ్చర్యకరంగా ఉన్నాయని వీటన్నిటిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుందని త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాండురంగా శ్రీను, పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ సైదా, పణితి రవి, అమీర్ వలి, బాబావలి, వడవల్లి సరేశ్వరరావు, వడవల్లి సాంబశివరావు, కామిశెట్టి రమేష్, దుడేకుల కాశిం, రమేష్, జొన్నలగడ్డ శ్రీను, బొల్లా శ్రీనువాసురావు, పిల్లి. చెన్నారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ల సంఘం మండల అధ్యక్షునిగా సంజీవరావు

క్రోసూరు, మేజర్ న్యూస్



క్రోసూరు మండలం డీలర్ల సంఘ అధ్యక్షునిగా 88 త్యాళ్లూరు గ్రామానికి చెందిన డీలర్ మాదాసు సంజీవరావు నియమితులైయ్యారు. సోమవారం క్రోసూరు రెవిన్యూ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంకు హాజరైన డీలర్లు సమావేశమైయ్యారు. సంఘ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని సంజీవరావు భరోసా ఇచ్చారు. సదరు మండల అధ్యక్షులుగా నియమితులైన సంజీవరావును సీనియర్ డీలర్లు కృష్ణంరాజు, నాగవరం సాయి, కొండవీటి లక్ష్మయ్య, హరిబాబుతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సరం వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

మద్యం సేవించి వాహనాలు నడిపిన, అల్లర్లకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, డ్రైవింగ్ లైసెన్సు రద్దు

పెదకాకాని ఎస్ హెచ్ ఓ టిపి. నారాయణస్వామి

పెదకాకాని మేజర్ న్యూస్:



నూతన సంవత్సరం వేడుకలు పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని పెదకాకాని ఎస్ హెచ్ ఓ టిపి. నారాయణస్వామి అన్నారు. అర్ధరాత్రి ఆరు బయట వేడు కలకు అనుమతులు లేవని, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలలో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మి కూడటం నిషేధం అన్నారు. ఆరుబయట ప్రదేశా లలో డీ జే లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టం వినియోగించ రాదని, అట్లా చేస్తే టౌన్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్లు రిజిస్టర్ చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడప రాదని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిసెంబర్ 31 న అర్ధరాత్రి మండల పరిధిలో అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా ఆటోమేటిక్ గా మీ వెహికల్ వివరాలు, మీ వివరాలు సేకరించి కేసులు పెట్టబడతాయని హెచ్చరించారు.

## సరస్వతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ

పెదకాకాని, మేజర్ న్యూస్ :

సరస్వతి ఫౌండేషన్ ఫౌండర్ కె.సరస్వతి ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా బంగారు విజయభారతి ప్రార్థన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ, బలహీన వర్గాల జేపీసీ డి. విజయ ఇచ్చేశారు.అనంతరం 50 మంది వృద్ధులు, వితంతువులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సరస్వతి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సమాధానం, ట్రెజరర్ జి.దీనమ్మ, సెక్రటరీ మానస, సభ్యులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## డయల్ యువర్ కమిషనర్‌కి అందిన ఆర్జీలను విభాగాధిపతులే నేరుగా పరిష్కరించాలి

▸▸ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలు రీ ఓపెన్ కాకుండా సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 23 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యలను స్థానికంగానే పరిష్కారం చేయడానికి సచివాలయ కార్యదర్శులు భాధ్యత వహించాలన్నారు. అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.

సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 34 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 14, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 9, అకౌంట్స్ విభాగంకి సంబంధించి 3 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ టి. వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిసిపి సూరజ్ కుమార్, మేనేజర్ బాలాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలు

▸▸ కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :



ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలకు మంగళవారం (31వతేదీ) ఆఖరి రోజు అని గుంటూరు నగరపాలక కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పూర్తి అయిన కుల గణన జాబితాలను ఈ నెల 26న నగరంలోని 206 వార్డ్ సచివాలయాల నోటీసు బోర్డ్ ల్లో సందర్భనార్ధం ప్రకటించామని తెలిపారు. నగర ప్రజలు సర్వే రిపోర్ట్ లోని తమ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో చెక్ చేసుకోవచ్చని తెలిపారు.

పేర్లు లేదా సబ్ కేటగిరి వివరాలు తప్పుగా ఉన్నా లేదా ఏమైనా అభ్యంతరాలు ఉన్నా మంగళవారం (31వ తేదీ) సాయంత్రం 5 గంటలలోపు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి, విఆర్ఓలకు లిఖిత పూర్వకంగా అర్జీలు అందించవచ్చని తెలిపారు. ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులకు విషయ పరిజ్ఞానపు పుస్తకాలు పంపిణీ

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి



పెదకాకాని మేజర్ న్యూస్ :-

విద్యార్థుల ఉజ్జల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పరిజ్ఞాన పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే. సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఎస్ టి యు ఏపీ రాష్ట్ర సంఘం వారు ఈ విద్యా సంవత్సరానికి పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడు నిమిత్తం రూపొందించిన 150 రెండు పేజీలతో కూడిన ముఖ్యమైన విషయపరిజ్ఞాన పుస్తకాన్ని మండల పరిధిలోని వెనిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి -2 వి శంకర్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. తిరుపతి రావు, ఈవో %డ% ఆర్డి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వి. జ్యోతి, జి.అనిత, బి. పేర్ని రాజశ్రీ, పుస్తకాలకు ఆర్థిక సాయం అందజేశారు. సహాయం చేసినందుకు వారిని అధికారులు అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు ఎం.జోసఫ్ గౌరవ అధ్యక్షులు ఎం.దేవపాల్,జిల్లా కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

పిడుగురాళ్ళ,మేజర్ న్యూస్ :



పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు విధులను పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బహిష్కరించారు. అనంతపురం జిల్లా కోర్టుకు చెందిన న్యాయవాది బీవీ శేషాద్రి పట్ల అనంతపురం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుచిత ప్రవర్తన కారణంగా ఆయన మృతి చెందారని తెలియవచ్చింది. మృతి చెందినందుకు నిరసనగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కుమార స్వామి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధు లను బహిష్కరించి, వారి నిరసన వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల బార్ అసోసియే షన్ సభ్యులు రామిరెడ్డి, కంభంపాటి కోటే శ్వరరావు, కాపూరి జాలరావు, కోపూరి వెంకటే శ్వర్లు, ఆతుకూరి సీతారామయ్య, లోకేశ్వరి, వెలిశల రామకృష్ణ ,ప్రశాంత్ నాయక్, బెల్లంకొండ అచ్చారావు, మదాసు వెంకటేశ్వరరావు, సాగర్, నవ్య, అయాజ్ అహమద్,ఎస్సీ కోటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి



క్రోసూరు, మేజర్ న్యూస్

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడిన తీరును భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిచాయి. ఈ సంఘటనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అమిత్ షా క్షమాపణ చెప్పాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చిన నేపధ్యంలో క్రోసూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ నాయకులు గనుపల్లి శేఖర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించిన తీరు సరైనది కాదని , బిజెపి వారు మతోన్మాద భావజాలంతో ప్రజల మధ్య చిచ్చు పెట్టాలనే ధోరణికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అడ్డుగా ఉండటంవలనే ఈ రకమైన పద్ధతిలో మాట్లాడుతున్నారని, ఇలాంటి రాజకీయ ధోరణలను ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ వారు భారత రాజ్యాంగాన్ని ఎప్పుడు వ్యతిరేకిస్తూనే ఉంటారని , ప్రజల మధ్య చిచ్చుపెట్టే బిజెపి దొరణులకు రైతాంగ ఉద్యమం ఐక్యం చేసిందని అన్నారు. పార్లమెంట్లో లిఅంబేద్కర్ ని తలుచుకునే బదులు గా దేవుని తలచుకుంటే పుణ్యం వస్తుందని మాట్లాడిన అమిత్ షా వెంటనే తన హోం మంత్రి పదవికి రాజీనామా చేసి, క్షమాపణ చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో హక్కులను హరించే విధంగా జమిలి ఎన్నికలను ముందుకు తీసుకువస్తుందని, భవిష్యత్తులో ఈ జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పని అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ అమిత్ షా వ్యవహరించిన తీరును మన ఆంధ్రప్రదేశ్ లోని రాజకీయ పార్టీలు కూడా ఖండించాలని , లేకుంటే భవిష్యత్తులో ఇలాంటి ధోరణులు ఇంకా పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. సిపిఎం క్రోసూరు కార్యదర్శి తిమ్మిశెట్టి.హనుమంతరావు మాట్లాడుతూ పెరుగుతున్న సంపద, అభివృద్ధి ఫలాలు ప్రజలకు వికేంద్రీకరణ చేయటంలో పూర్తిగా విఫలమైందని , బిజెపి అధికారంలోకి రాకముందు 2013 సంవత్సరంలో రూపాయి విలువ 30 రూపాయలు ఉన్నప్పుడు రూపాయి ఐసీయూలో ఉందని నరేంద్ర మోడీ విమర్శించారని , ప్రస్తుతం రూపాయి విలువ 85 రూపాయలకు చేరిన సందర్భంలో దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, ఏషియా, గోపికృష్ణారెడ్డి, సిపిఐ నాయకులు.పెద్దబ్బాయి, యాదగిరి , దేవదాసు, పిల్లి.రాజు, ఏడుకొండలు కుంభ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధం

## మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



గుంటూరు, మేజర్ న్యూస్ :

ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశపు మందిరంలో ఎస్సి వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు పలు సంఘాలతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో మాలలు మాదిగలు ఏకాభిప్రాయంతో ఉన్నట్లు భావిస్తున్నా న్నారు. మాదిగలకు రిజర్వేషన్‌లలో తక్కువ శాతం పొందుతున్నారని తెలిపారు. మాదిగల కు అన్యాయం జరిగిందని మాలల్లోని మేధావులు చెప్పడం గమనార్హమన్నారు. రాష్ట్రం లోని అన్ని పార్టీలూ వర్గీకరణ విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. మొదటే లోకూర్ కమిషన్ తో సహా అన్ని రాష్ట్రాల్లోని సామాజిక, ఆర్థిక అధ్యయనాలు నివేదికలు వర్గీకరణ చేయటం ద్వారానే జనాబ ప్రతిపాదిగిన అందరికీ సమాన ఫలాలు దక్కుతాయని తేటతెల్లం చేశాయన్నారు. ఎద్దిలకే కాక వెనుక బడిన వర్గాల కుళాలన్నింటికి సమాన న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో మాలలు రిజర్వేషన్లలో ఎక్కువ లబ్ది పొందారన్నారు.అదేరకంగా మాదిగలకు కూడా న్యాయం చేయడానికి మాలలం దరూ పెద్ద మనసుతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం మాలల నేతృత్వంలో మాదిగలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో వర్గీకరణ అన్ని పార్టీలు అనుకూలంగా ఉంటే వైసీపీ పార్టీ దాని అధినేత జగన్ మాత్రం గోడ మీద పిల్లిలాగా బదుగులతో ఆటలాడుకుంటు న్నాడని విమర్శించారు. వర్గీకరణ విషయంలో వైసీపీ పార్టీ ద్వంద్వ వైఖరిని మానుకోవాలని హితవుపలికారు. జగన్మోహన్ రెడ్డి మాల మాదిగలను మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు వర్గీకరణ విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పినపాటి మోహన్ రావు, అత్తోట జోసెఫ్, బాల స్వామి, సొపాటి రమేష్, కె.సంజీవ్, ఏపీపీలు సునీల్, సుకుమార్, కట్టెపోగు ఉదయ భాస్కర్, బిజెపి నాయకులు దర్శనపు శ్రీనివాస్, కొండముది భగవాన్ దాస్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు, నేషనల్ ధోభీ సంఘ్ అధ్యక్షులు అన్నవరపు నాగ మల్లేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వినుకొండ పట్టణ పోలీసు వారి ప్రకటన

వినుకొండ మేజర్ న్యూస్



పల్నాడు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పట్టణ సిఐ శోభన్ బాబు గారు రేపు ది. 31.12.2024 వ తేది నాడు రాత్రి పట్టణంలో గానీ గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తూ కొన్ని సూచనలు చేసినారు, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తాము అని సూచించినారు. 1) పట్టణంలో గానీ గ్రామాలలో గాని రాత్రి 10.30 గంటల తరువాత షాపులు, హోటల్స్, దాబాలు మూసివేయాలి.2) రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం, గుంపులుగా తిరగడం వంటి చర్యలు చేయకూడదు.3) పట్టణంలో గల బార్, రెస్టారెంట్లు అబ్కారి శాఖ వారి నిబంధనల ప్రకారం నడుచుకోవాలి అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి.4) పట్టణంలో రేపు ప్రతిచోట రాత్రి 10 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించబడతాయి దొరికిన వారి పై 10000/– రూపాయలు జరిమానా విధించబడును. 5) యువకులు బైకులపై తిరుగుతూ సైలెన్సర్లు తో న్యూసెన్స్ చేసే వారిపై కఠిన చర్య తీసుకొనబడతాయి. 6)DJ లకు ఎటువంటి పర్మిషన్లు లేవు ఒకవేళ నిబంధనలు అతిక్రమించిన యెడల DJ బాక్సులు సప్లై చేసిన వారిని పై తగిన చర్య తీసుకున్న బడతాయి.

# కార్యకర్తలే నా కుటుంబం : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

గుంటూరు మేజర్ న్యూస్:

పార్టీ ఆవిర్భావం నుంచి తనతో పాటు కలిసి జెండా భుజాన మోస్తున్న కార్యకర్తలే తన కుటుంబమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. వారికి ఏ చిన్న కష్టమొచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఇది తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చూపిన బాటగా ఆయన వెల్లడించారు. తీవ్ర అనారోగ్యంతో ఓల్డ్ క్లబ్ రోడ్డులోని మారుతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 52వ డివిజన్ చంద్రయ్యనగర్‌కు చెందిన వైసీపీ సీనియర్ కార్యకర్త దాంద్రపాటి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పరామర్శించారు. సోమవారం ఆసుపత్రికి వెళ్ళి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయనకు వైద్య సేవలు అందజేస్తున్న డాక్టర్ దీప్తితో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడి ఆయన ఆరోగ్యంపై వాకబు చేశారు. అనంతరం ఆర్థిక సాయం అందజేసి ఆందోళన చెందవద్దని మనోధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుంచి చంద్రశేఖర్ పార్టీ కోసం నిజాయితీగా పని చేశారని తెలిపారు. సామాన్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ నిస్వార్థంగా పార్టీ కోసం, జగన్ సీఎం కావడం కోసం కష్టపడ్డారని చెప్పారు. తమ పార్టీలో ఇలాంటి కార్యకర్తలకే పెద్ద పీట అని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అన్న తేడా లేకుండా తామంతా కలిసి మెలిసి ఒకే కుటుంబంలా జీవిస్తామని చెప్పారు.

ఒకరికొకరం అండగా నిలుస్తూ అంతిమంగా జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి చేయడమొక్కటే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యాట్ల రవి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, మంత్రి మహానంది, స్టాలిన్ బాబు, స్థానికులు మట్టిగుంట ప్రసన్న, మందగొర్ల గోపీ కిషోర్ యాదవ్, మొగిలి ఆంజనేయులు, విజయ్, చల్లా హరి నెహ్రూ, నాని, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఆస్తి, ఖాళీ స్థల, నీటి మీటర్ల బకాయిలు వసూలు చేయాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థల, నీటి కుళాయి, మీటర్ల బకాయిల వసూళ్లకు చర్యలు వేగవంతం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్లు వేగవంతం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా పన్నుల వసూళ్లపై సమీక్షించి, వసూళ్లు లక్ష్యానికి తగిన విధంగా లేవని, రాబోవు రెండు రోజుల్లో వార్డ్ సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలన్నారు. పన్ను వసూళ్లలో నిర్లిప్తత సరికాదని, మార్చి నాటికి నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలని, పురోగతి లేకుంటే చర్యలు తప్పవన్నారు.

నగరంలో త్రాగునీటి సరఫరాకి నగరపాలక సంస్థ నిధులు అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని, కాని నీటి పన్ను, నీటి మీటర్ల పన్ను వసూళ్లలో చాలా వెనుకబాటు ఉందన్నారు. నీటి మీటర్ల చార్జీలు చెల్లించని వారి ట్యాప్ కనెక్షన్ లు తొలగించాలన్నారు. పెద్ద మొత్తంలో బకాయి ఉన్న అపార్ట్మెంట్ల నుండి వసూళ్ళకు రెవెన్యూ అధికార్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మొండి బకాయిదార్ల లిస్టులు సిద్దం చేయాలని, వారి నుండి వసూళ్ల డిప్యూటీ కమిషనర్లు బాధ్యత తీసుకోవాలని, స్పందించని మొండి బకాయిదార్ల నివాసాలకు ట్యాప్, డ్రైనేజి కనెక్షన్ తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

నగరంలో అభివృద్ది పనులకు, మౌళిక వసతుల కల్పనకు నిధులు అవసరమని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు బాలాజీ బాష, రెహ్మాన్, సాదిక్ భాష, రవి కిరణ్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు : ఏస్. ఐ .సతీష్

**మాచవరం, మేజర్ న్యూస్:**
పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సతీష్ విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న రాత్రి మండల కేంద్రమైన మాచవరంలో గానీ , మండలంలో అన్ని గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తూ కొన్ని సూచనలు చేసినారు, నిబంధనలు అతిక్ర మించిన వారిపై కేసులు నమోదు చేస్తాము అని సూచించినారు అన్ని గ్రామాలలో గాని రాత్రి 11గంటల తరువాత షాపులు, హోటల్స్, మూసివేయాలి. రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం, గుంపులుగా తిరగడం వంటి చర్యలు చేయకూడదు. చిన్న రెస్టారెంట్లు లో నిబంధనలు అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనబడతాయి. యువకులు బైకులపై తిరుగుతూ సైలెన్సర్లు తో న్యూసెన్స్ చేసే వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు..



## అభివృద్ధి పదంలో అగ్రగామి కాకతీయ కోఆపరేటివ్ సొసైటి

### సంస్థ చైర్మన్ డిఎల్. కాంతారావు

**తెనాలి, మేజర్ న్యూస్ :**
ఖాతాదారుల ఆదరణతో చూరగొంటూ కోఆపరేటివ్ సొసైటి ద్వారా మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి తెస్తున్నామని సొసైటీ చైర్మన్ డి.ఎల్. కాంతారావు పేర్కొన్నారు.సోమవారం స్థానిక కొత్తపేటలోని సంస్థ కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సంస్థ చైర్మన్ డిఎల్ కాంతారావు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్న కాకతీయ కోపరేటివ్ సొసైటీ సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు, విలువలకు ప్రాధాన్యం ఇస్తు ప్రారంభించిన తమ సంస్థ నేడు 11 బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకుని రూ. 132 కోట్ల మేర డిపాజిట్లు,రూ. 110కోట్లమేర రుణాలు సమ కూర్చి ప్రజలకు తగువిధమైన బ్యాంకింగ్ సేవలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా తమ సొసైటీ ఖాతాదారుల మన్నలు పొందుతుందని, మరిన్ని సేవలందించేందుకు సొసైటీ యాజమాన్యం, సిబ్బంది సమన్వయంతో సొసైటీ సేవల,సమయాన్ని పెంపుదల చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్ లు , కటారి వాసుదేవ నాయుడు ,షేక్ ఖలీల్ ,తన్నీరు శ్రీనివాసరావు, వేదాంతం సుబ్రమణ్య శాస్త్రి, పి.ఎస్ ఆర్ బ్రహ్మాచార్యులు, ,దావులూరు చక్రధర చౌదరి , పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న శశి గ్రూప్స్ కేక్స్ మేళా

**తెనాలి, మేజర్ న్యూస్ :**
నాణ్యతా ప్రమాణాలతో పాటు రుచి శుచి ప్రమాణాలు పాటిస్తూ శశి గ్రూప్ సంస్థ తినుబండారాలు విక్రయంలో ఖాతాదారుల మన్నల్ని పొందుతునాదని శశి గ్రూప్ సంస్థ చైర్మన్ వుప్పల వరదరాజులు అన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని శశి డెలిషియస్ ప్రాంగణంలో సోమవారం న్యూ ఇయర్ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం మాదిరిగానే కేక్స్ మేళాను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు అనంతరం అభిమానులు, శ్రేయోభిలాషులు సమక్షంలో కేక్స్ మేళాను ప్రారంభించిన వరదరాజులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా, వినియోగదారుల ఆదరాభిమానాలతో, సమస్త ముందుకు సాగుతుందన్నారు. కాగా వివిధ రకాల ఆకృతులలో వివిధ సైజుల న్యూ ఇయర్ కేక్స్ చూపర్లను ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో పలువురు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.



# హెల్త్ అసిస్టెంట్ల సమస్య పరిష్కారానికి ఇంకెంత మంది బలి కావాలి!

**ఉద్యోగాలు కోల్పోయిన ఉసురుకు మరొకరి బలి!**
**తీవ్ర వత్తిడికి గురై కన్నుమూసిన ఆరోగ్యసహాయకుడు సూర్యప్రకాష్**
**సీఎం జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలి : జీ.వీ.వీ.ప్రసాద్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఉన్న ఉద్యోగం పోయిందనే బాధ, ఆవేదనతో తీవ్రమైన మానసిక వత్తిడికి గురై శ్రీకాకుళంకు చెందిన పూజారి సూర్యప్రకాశరావు అనే హెల్త్ అసిస్టెంట్ ( ఆరోగ్యసహాయకుడు) సోమవారం అర్ధంతరంగా కన్నుమూశారు. ఇందుకు సంభందించిన వివరాలను ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ సోమవారం అత్యంత భాధాకరంగా కన్నీరు మున్నీరై తెలియజేసారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను తెలంగాణా హై కోర్టు తీర్పు నేపథ్యంలో ఒక్కసారిగా హడావిడిగా ఉద్యోగాల నుంచి 920 మందిని తొలగించేశారు. ఈ నెల 5 వ తేదీన జరిగిన ఈ ఉద్యోగాల తొలగింపు ప్రక్రియతో ఉద్యోగుల్లో తీవ్ర అలజడి, ఆందోళనలు ఆరంభమై నాలుగు రోజుల వ్యవధిలోనే ముగ్గురు బలై పోయారు. తన ఉద్యోగం పోతే నా బ్రతుకేంటి అన్నా ఆందోళనతో గుంటూరు లో కొల్లి లక్ష్మణ్ అనే హెల్త్ అసిస్టెంట్ గుండె ఆగిపోగా, తమ కొడుకుల ఉద్యోగాలు పోయాయన్న దిగ్భ్రాంతికర వార్త విని ఇద్దరు తండ్రులు గుండెలాగిపోయాయి. ఒకరు నర్సీపట్నంలో గొలుసు అప్పారావు కాగా, కొవ్వూరు కు చెందిన మరొక తండ్రి ఒగ్గు ఆశీర్వాదం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆ విషాదం నుంచి కోలుకునే లోపే శ్రీకాకుళం హెల్త్ అసిస్టెంట్ పూజారి సూర్యప్రకాశరావు తీవ్రమైన వత్తిడితో మెదడు లో నరాలు చిట్లి పోయి విలవిల్లాడుతూ చనిపోవడం చూసిన వారు తీవ్ర ఉద్వేగానికి గురవుతున్నారు.

**ఆరోగ్యసహాయకులు ఇంకెంతమంది బలి కావాలి!?**

చిరు ఉద్యోగులపై తొలగింపు వేటుతో ఇప్పటికి నలుగురు బలయ్యారని, ఇంకెంత మంది బలయ్యాక ఈ సమస్యకు తెరపడుతుందో అర్థం కావడం లేదని, తోటి సహోద్యోగులను ఇలా బలి తీసుకుండటం తమను తీవ్రంగా కలచి వేస్తోందని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ నేత జీ.వీ.వీ.ప్రసాద్ ఆవేదనగా చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు స్వయంగా కలుగజేసుకుని హెల్త్ అసిస్టెంట్ ల ఉద్యోగాల తొలగింపు వ్యవహారంపై దృష్టి పెట్టి తక్షణమే ఉపసమన చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యోగం పోయిందన్నా మానసిక వేదనతో హఠాన్మరణం చెందిన సూర్యప్రకాశరావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రసాద్ ముఖ్యమంత్రిని కోరారు.

# ఘనంగా లయోలా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు నల్లపాడు లోని లయోలా పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. “అందరి కోసం ఒకరు– ఒకరి కోసం అందరూ” అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని రెండు రోజులపాటు ఘనంగా కొనసాగించారు. ఈ సందర్భంగా లయోలా పాఠశాల సుపీరియర్, కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ పోతిరెడ్డి ఆంథోనీ మాట్లాడుతూ... లయోలా పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశవ్యాప్తంగా వివిధ హోదాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవటం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం ప్రశంసనీయం అని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రిన్సిపల్ ఫాదర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.... దేశ విదేశాల నుంచి పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకొని ఇక్కడికి రావడం ఆనందకరం అని అన్నారు. విదేశాల్లో స్థిరపడిన విద్యార్థులు మాతృ దేశానికి చేస్తున్న సేవలు అమూల్యమని ప్రశంసించారు. ఈ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న 1973 – 74 బ్యాచ్ విద్యార్థులను, సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న 1999 సంవత్సర విద్యార్థులను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హాస్టల్ డైరెక్టర్ ఫాదర్ పి నరేష్, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రమేష్, కార్య నిర్వాహకులు ప్రసాద్, కోశాధికారి అనిల్ కుమార్, పూర్వపు ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు తదితరులు సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఫ్రం... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# హౌసింగ్ లేఅవుట్‌లలో సత్వరమే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలను ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా అధిగమించే విధంగా హౌసింగ్ అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ప్రతి వారం యంపీడీఓ , హౌసింగ్ అధికారులు సచివాలయ ఉద్యోగులతో లే అవుట్ల వారీగా సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ లెవల్ పూర్తి అయిన ఇళ్ల లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంక్ లింకేజ్ ఋణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లే అవుట్ లో ఇళ్ల నిర్మాణాలలో వచ్చే చిన్న చిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేలా యంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో సక్షమ్ ద్వారా మంజూరు చేసిన త్రాగునీరు సరఫరా , మరుగుదొడ్ల నిర్మాణాలు సంక్రాంతి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పోషణ్ వాటికల ఏర్పాటు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో గ్రామ , వార్డు సచివాలయాల సిబ్బంది హౌస్ హోల్డ్ సర్వే వేగవంతం చేయాలన్నారు. బ్యాంక్ అకౌంటు కు ఈకేవైసీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతి రోజు ఆన్లైన్ అటెండెంట్ వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యంయస్ యంఈ ఎంటర్ ప్రెన్యూర్ సర్వే వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. సర్వేపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సంక్రాంతి నాటికి రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 31 వ తేది ఉదయం 6 గంటల నుండి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమాన్ని ఎటువంటి అసౌకర్యం లేకుండా వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాదు, సిపిఓ శేషశ్రీ , ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి , డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, డ్వామా పీడీ శంకర్, భూగర్భ జలనవరుల శాఖ డీడీ వందనం, జిల్లా పరిశ్రమల శాఖ జనలర్ మేనేజరు జయలక్ష్మీ, డీపీఓ సాయి కుమార్ , పంచాయితీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య , జిఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి , పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పాదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకట్‌రెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

పి.అమర్
దాచేపల్లి రిపోర్టర్
సెల్ : 9985646999

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300